_తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము

గౌరవనీయులైన న్యాయమూర్తి : శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్

మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ టి. అమర్ నాథ్ గౌడ్

ఎఫ్.సి.ఎ.నెం. 129/2006

తేదీ: 14.02.2019

మధ్య:

శ్రీ. హర్షద్ గాలా ...... అప్పీలుదారుడు

మరియు

శ్రీమతి. ఇల్లా గాలా ... ప్రతివాది

అప్పీలుదారు తరపు న్యాయవాది :శ్రీ.టి.ఎస్. ప్రవీణ్ కుమార్

ప్రతివాది తరపు న్యాయవాది : శ్రీ.శ్యామ్.ఎస్. అగర్వాల్

న్యాయస్థానము ఈ క్రింది తీర్పును వెలువరించినది: –

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్

మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ టి. అమర్ నాథ్ గౌడ్

ఎఫ్.సి.ఎ.నెం. 129/2006

తీర్పు:( గౌరవనీయులైన న్యాయమూర్తి : శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్ ద్వారా )

ఓ.పి.నెం.838/2004కేసులో 12-07-2006వ తారీఖున ఫ్యామిలీ కోర్టు,హైదరాబాద్ వారిచే ప్రతివాది-భార్యకు అనుకూలంగా ఇవ్వబడిన తీర్పుకు భాధపడ్డ అప్పీలుదారు-భర్త సదరు ఉత్తరువు యొక్క చట్టబద్దతను సవాలు చెసెను.

క్లుప్తముగా, కేసుకు సంబంధించిన వాస్తవాలు ఏమిటంటే, అప్పీలుదారు— భర్త అయిన హర్షద్ గాలా 29-04-1985వ తారీఖున ప్రతివాది—భార్య అయిన ఇల్లా గాలా ను హిందూ ఆచార సాంప్రదాయాలు ప్రకారము ముంబాయిలో వివాహమాడెను.వారి వివాహ అనంతరము, వారికి ఒక కుమారుడు జన్మించెను.అయితే, ప్రతివాది-భార్య ప్రకారం, వివాహం మొదటి రోజు నుండి

సంక్షోభములో ఉంది.ఎందుకంటే, అప్పీలుదారు ఉద్యోగం చేయటం గానీ, కుటుంబ సంక్షేమం పట్టించుకోవడం గానీ చేసేవాడుగాదు.అంతేగాక, భర్త మరియు ఆతని కుటుంబ సభ్యులు ఇరువురు యొక్క శారీరక మరియు మానసిక క్రూరత్వానికి ఆమె గురైంది.తనకు జరిగిన వేధింపులను భరించలేక, 14-01-1991వ తారీఖున అత్తవారి ఇంటిని వదిలి ముంబాయి నుండి హైదరాబాద్ వచ్చెను, మరియు హైదరాబాదులో నివసించటం మొదలు పెట్టింది.తన యొక్క మరియు తన కుమారుని పోషణ కొరకు, ఆమె అల్లికతో కూడిన దుస్తులు మరియు సంబంధిత అంశాలతో ఒక వ్యాపారాన్ని ప్రారంభించెను.ప్రతివాది-భార్య ప్రకారం, అప్పీలుదారు-భర్త నుండి మూడు సంవత్సరాల వరకు కూడా ఒక్క మాట కూడ వినలేదు.1994వ సంవత్సరంలో మాత్రం అతను ఆమె ముందు హాజరయ్యా మరియు తను పూర్తిగా మారిన వ్యక్తి చెప్పుకొన్నాడు.

అతని మాటలు నిజమని నమ్ముతూ, ఆ జంట వారి సహజీవనాన్ని తిరిగి ప్రారంభించారు.అయినప్పటికీ, రెండు (2) సంవత్సరాలు గడిచిన తరువాత, ప్రతివాది-భార్య,ఆమె నిరాశకు గురైనది , అప్పీలుదారు తన దురాలవాట్లు, ఏవైతే ముంబాయిలో ఆమె అతనితో నివసించినప్పుడు ఎదుర్కొందో, వాటి కోసం తిరిగి వాటి వైపు వెళ్ళుతున్నాడని ఆమె కనిపెట్టినది. శారీరక మరియు మానసిక క్రూరత్వాలను ఆమె మీద తిరిగి కలుగజేయడం వలన మరియు అప్పీలుదారు అసంగత చర్యల వలన, ఇంటి యజమాని కూడా అప్పీలుదారును ఇంటిని ఖాళీ చెయ్యమన్నాడు.ఎటువంటి కారణం లేకుండా, అప్పీలుదారు-భర్త, ప్రతివాది-భార్య యొక్క సహవాసమును వదిలిపెట్టి ముంబాయికి తిరిగి వెళ్ళాడు.అతని రాక కోసం మరో మూడు(3) సంవత్సరాలు నిరీక్షించి, హిందూ వివాహ చట్టం, 1995 యొక్క 13(1)(ఐఎ)(ఐబి) కింద ప్రతివాది – భార్య 2004వ సంవత్సరంలో ఒక విడాకులు పిటిషన్ ను దాఖలు చెసెను.

తన కేసును సమర్థించుకోవడం కోసం, ఆమె తానే ఒక సాక్షిగా పరీక్షించి ఒక పత్రాన్ని సమర్పించింది. మరోవైపు, అప్పీలుదారు-భర్త కూడా తనను ఒక సాక్షిగా పరీక్షించి ఆరు పత్రాలు సమర్పించాడు. సాక్ష్యాన్ని అభినందిస్తూ, గౌరవ ఫ్యామిలీ కోర్టు ప్రతివాది-భార్యకు అనుకూలంగా విడాకుల డిక్రీని మంజూరు చేసింది.కావున, ఈ న్యాయస్థానము ముందు ఈ అప్పీలు దాఖలైనది.

అప్పీలుదారు తరపు న్యాయవాది శ్రీ టిఎస్ ప్రవీణ్ కుమార్, అప్పీలుదారుని యొక్క క్రూరత్వం గురించి ప్రతివాది-భార్య ఎటువంటి కేసును చేయలేక పోయినదని తీవ్రంగా వాదించారు.వాస్తవానికి దంపతులు తమ సహవాసం నుండి 2001వ సంవత్సరంలో విడిపోయినా,హైదరాబాదులోని ప్రతివాది-భార్యతో తన సహవాసం తిరిగి ప్రారంభించుట కొరకు అప్పీలుదారు ఎడతెరిపి లేకుండా ప్రయత్నించాడు.

కానీ, ప్రతివాది–భార్య సహజీవనాన్ని తిరిగి ప్రారంభించడానికి నిరాకరించింది.అందువల్ల, విడిచిపెట్టడం అతని వైపు కాదు, భార్య వైపు ఉంది. కావున, గౌరవ ఫ్యామిలీ కోర్టు ప్రతివాది–భార్యకు విడాకుల ప్రయోజనం ఇవ్వకుండా ఉండవలసినది.అందువలన, సవాలు చేయబడిన ఉత్తరువు జోక్యం చేసుకోవడానికి అర్హత కలిగియున్నది.

ప్రతివాది – భార్య ప్రకారం, ముంబాయిలో నివసిస్తున్నప్పుడు ఆమెను గానీ లేక ఆమె కుమారుడు గానీ అప్పీలుదారు–భర్తచే పట్టించు కొనలేదని ప్రతివాది తరపు న్యాయవాది శ్రీ.శ్యామ్ ఎస్.అగర్వార్ తీవ్రంగా వాదించారు.శరీరకంగానే కాకుండా, ఆర్థిక పరంగాను కూడా భార్యను చూసుకోవడం అప్పీలుదారు–భర్త యొక్క చట్టపరమైన మరియు నైతిక విధి అయినందున మరియు అప్పీలుదారు, ఎవరైతే భార్యను ఆర్థికంగా వదిలివేసినాడో, అట్టి చర్య స్వయంగా క్రూరత్వానికి సరిసమానము. అంతేకాక, భార్యకు మరియు కుమారునికి అప్పీలుదారు ఎటువంటి సహాయం లేక పోయివుట వలన , భార్య బయటకు వచ్చి అల్లిన వస్త్రాలు మరియు సంబంధిత వస్తువులతో వ్యాపారం మొదలు పెట్టి నివసిస్తుంది.1991వ సంవత్సరంలో ఆమె హైదరాబాదుకు వెళ్ళినప్పటికి కూడా, ఆమెను గురించి గానీ,కుమారుని గురించి గానీ మూడు సంవత్సరాల వరకు అప్పీలుదారు పట్టించుకోలేదు. మళ్ళీ,ఎటువంటి కారణం లేకుండానే,అతను 28-01-2001వ తారీఖున భార్యను మరియు కుమారుని వదిలివేసినాడు, మరియు వారి వద్దకు అతను ఎప్పుడు తిరిగి రాలేదు.అందువలన, భార్యను వదిలివేయడం స్వయంగా పరిత్యగించడం అనే చర్యకు సరిసమానం అవుతుంది.అతను వారిని ఎటువంటి కారణం లేకుండా వదిలివేసినప్పటి నుండి, పరిత్యాగం యొక్క చర్య పెద్దగా వ్రాయబడింది. కావున, గౌరవ న్యాయవాది ప్రకారం, గౌరవ ఫ్యామిలీ, కోర్టు ప్రతివాది–భార్యకు అనుకూలంగా విడాకులు మంజూరు చేయడం బాగా సమర్థించబడినది.

ఇరుపక్షాల గౌరవ న్యాయవాదుల వాదనలు విన్నాము మరియు సవాలు చేసిన ఉత్తరువును పరిశీలించాము.

భార్య మరియు బిడ్డ పట్ల ఒక నైతిక కర్తవ్యమే కాకుండా ఒక చట్టపరమైన విధికి కూడా ఒక భర్త భాద్యుడై ఉంటాడని చెప్పడం, నిజానికి సర్వసాధరణం.భార్య జీవితంలోని శారీరక, మానసిక మరియు ఆర్థిక అంశాలను చూసుకొవడం మరియు శ్రద్ధ వహించడం భర్త యొక్క మొట్ట మొదటి విధి.ఈ విధంగా, నిర్వహణను ఏర్పాటు చేయడం, భార్యను మరియు బిడ్డను సంరక్షించడం భర్త యొక్క చట్టపరమైన విధి.ప్రతివాది–భార్య ప్రకారం, 1985 నుండి 1991 వరకు అనగా ఆరు సంవత్సరాలు అప్పీలుదారుతో ఆమె సహజీవనం చేసినప్పుడు, అప్పీలుదారు ఉద్యోగం చెయ్యడం

గానీ, కుటుంబ నిర్వహణకు డబ్బు చెల్లించటం గానీ చేయలేదు. ఈ విధంగా, అతను కుటుంబానికి ఆర్థికంగా సహాయము చెయ్యడం మానేశాడు.ఇది స్వయంగా భార్య మరియు బిడ్డ వైపు చేసిన క్రూరత్వానికి సరిసమానం.ఆమెను హైదరాబాదులో, 1994 లో కలసిన తరువాత కూడా, ప్రతివాది–భార్య ప్రకారం, అల్లిన వస్త్రాలు మరియు సంబంధిత వస్తువుల వ్యాపారాన్ని చేపట్టడంలో అతను భార్యకు సహకరించలేదు.ఈ విధంగా, అతను కుటుంబానికి ఒక శారీరక మరియు ఆర్థిక బాధ్యతగా కొనసాగాడు.ఆమె ప్రకారం, సరిగ్గా రెండు సంవత్సరాల తరువాత అనగా 1996 నుండి 2001 వరకు ఆమె మీద శారీరిక హింసను కలుగజేయడం అతను మళ్ళీ మొదలు పెట్టాడు.28–01–2001 తరువాత, అతను హైదరాబాదులో ఆమెను వదిలివేసి ముంబాయికి తిరిగి వెళ్ళిపోయాడు. ఈ విధంగా, ఆమె శరీరకంగాను మరియు మానసికంగాను అప్పీలుదారుచే వేధింపులకు గురయ్యానని ప్రతివాది–భార్య వాస్తవాన్ని నిరూపించింది.

28–01–2001వ తారీఖున ఆమెను విడిచిపెట్టిన తరువాత, ప్రతివాది–భార్యతో అతని సహజీవనాన్ని తిరిగి ప్రాంభించడానికి ప్రయత్నించాడని చూపించడానికి ఏ రకమైన సాక్ష్యాన్ని అప్పీలుదారు సమర్పించలేదు. ఏ విధమైన కారణం లేకుండా అతను ఆమెను విడిచిపెట్టాడు.అందువలన, ప్రతివాది–భార్య విడాకులు కోరుకోవడానికి ఆమె రెండు కారణాలు అనగా క్రూరత్వం మరియు పరిత్యాగంలను నిరూపించడంలో విజయవంతమైంది.కావున, సవాలు చేసిన తీర్పులో ఏ రకమైన చట్టవిరుద్ధం గానీ లేక వక్రబుద్ధిని గానీ ఈ న్యాయస్థానం కనుకొనలేదు.

పైన పేర్కొన్న కారణాల వలన, ప్రస్తుత అప్పీలులో ఏ రకమైన యోగ్యత ఈ న్యాయస్థానం కనుగొనలేదు.న్యాయమూర్తి, ఫ్యామిలీ కోర్టు,హైదరాబాద్ వారిచే ఓ.పి.నెంబరు. 838/2004లో 12–07–2006వ తారీఖున జారీ చేయబడిన ఉత్తరువు, ఇందుమూలముగా, ధృవీకరించబడినది.తదనుగుణంగా, అప్పీలు కొట్టివేయబడినది.

ఖర్చులకు, సంబంధించి ఎలాంటి ఉత్తరువు లేదు.

ఇతర పిటిషన్లు, ఏవైనా పెండింగులో ఉంటే, అవి కూడా కొట్టివేయబడతాయి.

(రాఘు వేంద్ర సింగ్ చౌహాన్, న్యాయమూర్తి)

(టి. అమర్ నాథ్ గౌడ్, న్యాయమూర్తి)

14 ఫిబ్రవరి 2019